నగర పంచాయతీ కౌన్సిలర్లు తిరుగు బావుటా

-మాకు ప్రాధాన్యత ఇవ్వకుంటే మూకుమ్మడి రాజీనామా

- నియంత పాలనతో పార్టీకి తీరని నష్టం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మాకు ప్రాధాన్యత ఇవ్వకుంటే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని కౌన్సిలర్లు, నాయకులు ధ్వజమెత్తారు. నెల్లిమర్లలోని వైసిపి కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, పొండ్రింకి సత్యనారాయణ, పైల మురళి, విశాఖపట్నం జూ మాజీ డైరెక్టర్ నక్కాన వెంకటరావు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పేరుకే అధికార పార్టీ కౌన్సిలర్లు, నాయకులం గాని మా వార్డుల్లో మాకు తెలియకుండానే అన్నీ అయిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వలంటీర్లు, వార్డు కన్వీనర్లను స్థానికేతరులను నియమించి మమ్మల్ని అవమానపరుస్తున్నారని చెప్పారు. ఇటీవల నియామకం చేపట్టిన ఏడు వలంటీర్ల పోస్టులను రూ.30 వేల చొప్పున స్థానికేతరులకు అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. నగరపంచాయతీ వైసిపి అధ్యక్షులు చైర్ పర్సన్ ని డమ్మీగా చేసి నియంత పాలన సాగిస్తున్నారని చెప్పారు. తనను ఎదిరించే కౌన్సిలర్ల వార్డుల్లో అభివృద్ధిని అడ్డుకుని పార్టీకి నష్టం చేస్తున్నారని చెప్పారు. నగరప పంచాయతీ కమిషనర్‌ని కీలుబొమ్మ చేసి ఆడిస్తున్నారని తెలిపారు. రామతీర్థం శివరాత్రి ఉత్సవాలకు నగరపంచాయతీకి 100 విఐపి పాసులు కేటాయిస్తే కౌన్సిలర్లకి ఒక్క విఐపి పాసు చొప్పున అందించి అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ మిగిలిన పాసులు ఎవరికి అమ్ముకున్నారని ప్రశ్నించారు. పట్టణంలోని పెద్దలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసి అమ్ముకుం టున్నారని ఆరోపించారు. పార్టీకోసం కష్టపడ్డ కౌన్సిలర్లు, నాయకులకు ప్రాధాన్యత ఇవ్వకుండా టిడిపి నాయకులతో కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. పార్టీ పెద్దలు దిద్దుబాటు చర్యలు చేపట్టకుంటే పార్టీకి, ప్రభుత్వానికి తీరని నష్టం వాటిల్లుతుందని చెప్పారు. సమావేశంలో నాయకులు కాళ్ల మహేష్, పార్థసారథి, మన్మథ పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-తెర్లాం: పోషణ అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా సాక్షం అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు మౌలిక వసతులు కల్పించాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాడంగి ఐసిడిఎస్ పరిధిలో ఉన్న కునాయవలస గ్రామ పంచాయతీ ఆవాస గ్రామమైన జన్నివలస అంగన్వాడి కేంద్రానికి ప్రభుత్వం వారు పరిశుద్ధమైన త్రాగునీటి అవసరాల కోసం వాటర్ ప్యూరిఫైయర్, కుర్చీలు, డైనింగ్ టేబుల్, గ్యాస్‌స్టవ్, ఫ్యాన్, డోర్ మాట్స్, స్టీల్ సామాగ్రి మొదలైన వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్టింగ్ చైర్మన్ బొమ్మి శ్రీనివాస రావు, ఆ గ్రామ సర్పంచ్ విజయబాబు, సత్యం, ఆ గ్రామ సెక్రెటరీ, అంగన్వాడి సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

పుణ్యగిరి మహా శివరాత్రి జాతరలో అపశృతి

ధారగంగమ్మ లోయలో మహిళ పాముకాటుకు గురి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట శివారు పుణ్యగిరిలో శుక్రవారం ప్రారంభమైన మహా శివరాత్రి జాతరలో అపశృతి చోటుచేసుకుంది. పుణ్యగిరి క్షేత్రంలోని ధారగంగమ్మ లోయలో కొలువైన అమ్మవారి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న గిరిజన పూజారి గేదెల గంగతల్లి పాముకాటుకు గురయ్యింది. వెంటనే సమీపంలో విధులు నిర్వహిస్తున్న ఎన్సీసీ క్యాడెట్లు హుటాహుటిన గంగతల్లిని ఎస్.కోటలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు మెరుగైన చికిత్స అందించడంతో గంగతల్లి ప్రాణాలకు ప్రమాదం లేదని తెలిసి పుణ్యగిరి ఈఓ. నాగేంద్ర, చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, ఉద్యోగులు, భక్తులు, గిరిజన పూజారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా గిరిజన కుటుంబమైన గేదెల సింహాద్రి భార్య గంగతల్లి దారగంగమ్మ లోయలో అమ్మవారికి పూజలు చేస్తూ నిత్యం దీపాలు వెలిగిస్తుంటుంది. అందులో భాగంగా మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో గంగతల్లి లోపలికి వెళ్లి దేముడు విగ్రహాల వద్ద దీపాలు వెలిగిస్తుండగా గంగతల్లి కాలుపై పాము కాటు వేసినట్లు చెబుతున్నారు. మొత్తానికి దారగంగమ్మ లోయలో శివరాత్రి విధులు నిర్వహిస్తున్న ఎన్సీసీ క్యాడెట్లు, ఆలయం వద్ద ఉన్న వైద్య సిబ్బంది వెంటనే స్పందించి పాముకాటుకు గురైన గంగతల్లిని ఆసుపత్రికి తరలించటంతో ప్రాణాపాయం తప్పిందంటూ వీరి సేవలను కొనియాడారు.

సీతం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక సీతం కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి థీమ్ "ఇన్స్పైర్ ఇంక్లూజన్', ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డాక్టర్ సుష్మ మాటూరు ఎంస్(జెన్), మేక్ ప్లాస్టిక్ సర్జరీ మాట్లాడుతూ పురుషులు మరియు స్త్రీలు ఒకే సమీకరణ ద్వారా జీవితం లో విజయవంతం కాగలరు అని తెలియజేశారు.కృష్ణ షాపింగ్ మాల్ ప్రొప్రైటర్ నీతా విజ్ఞాని నూతన వ్యాపారాలు చేయాలని స్త్రీల కు పిలుపు నిచ్చారు.పి. ఉషారాజు డైరెక్టర్ అవని ఆర్గానిక్ మాట్లాడుతూ స్త్రీ పురుషులు సమాన కృషి తో అభివృద్ధి జరుగుతుంది అని తెలియజేశారు. సేంద్రీయ ఆహారం ఆరోగ్యానికి దోహదం చేస్తుంది అని తెలియజేశారు..కళాశాల డైరెక్టర్ డాక్టర్. మజ్జి.శశిభూషణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుని అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సీ. హెచ్. వెంకటలక్ష్మి, డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డి డాక్టర్ ఎస్.వరూధిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా అధ్యాపకులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం జాతీయగీతంతో ముగిసింది.

పింఛను డబ్బులతో చీరలు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-రామభద్రపురం : మండల కేంద్రంలో విశ్రాంతి ఉపాధ్యాయులు తూముల దాలయ్యా మాస్టారు తనకొచ్చే పింఛను డబ్బులను వెచ్చించి వృద్ధులకు, శుక్రవారం చీరలు దుప్పట్లు గ్రామంలో పంపిణీ చేశారు. రెండు లక్షలు వెచ్చించి 200 చీరల దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం మాస్టారు మాట్లాడారు. మానవసేవయే మాధవ సేవ అన్నారు. ఇతరులను ఆదుకోవడంలో సంతృప్తి ఉంటుందన్నారు. మాస్టర్ ను చాలామంది అభినందించారు.

కలలకు రెక్కలు పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర-బొబ్బిలి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మహిళా దినోత్సవం సందర్భాన్ని పురష్కరించుకొని మహిళల కోసం రాష్ట్రంలోని ఏ ఆడబిడ్డ కూడా ఆర్థిక పరిస్థితుల కారణంగా తమ చదువులకు ఆటంకం కలగకుండా ఇంటికి పరిమితం కాకూడదని ఆలోచనతో కలలకు రెక్కలు అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని 2024 జూన్ నెలలో ప్రారంభించడం జరుగుతుందని శుక్రవారం కోటలో నియోజకవర్గం తెలుగుదేశం-జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన సూచనల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళలు విలేకరులతో మాట్లాడారు. కలలకు రెక్కలు పథకం చదువుకున్న మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ని, ఎమ్మెల్యేగా బేబీనాయన ను గెలిపించాలని అందు కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు బర్లి.శ్రీదేవి , విజయనగరం పార్లమెంటు తెలుగు మహిళ సెక్రటరీ వెలగాడ.హైమావతి,18వ వార్డు కౌన్సిలర్ బొత్స దమయంతి, నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ అధ్యక్షురాలు బీసపు పార్వతీ పాల్గొన్నారు.

మహిళల భాగస్వామ్యంతోనే న్యాయవ్యవస్థ బలోపేతం

అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-బొబ్బిలి: మహిళల భాగస్వామ్యంతోనే న్యాయవ్యవస్థ బలోపేతం అవుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు అన్నారు.శుక్రవారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక న్యాయస్థానంలో న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సరోజనమ్మకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ ప్రతినిధులు జె సి రాజు,శ్రీనివాసన్, శంకర రావులు ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. న్యాయ వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం ఉన్నప్పుడే మహిళల భద్రత, సంరక్షణకు చేసిన చట్టాలకు రక్షణ కలుగుతుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. న్యాయ స్థానాల్లో న్యాయమూర్తులుగా, న్యాయ వాదులుగా పనిచేస్తున్న మహిళలను ఆదర్శంగా తీసుకొని నేటి యువతులు స్ఫూర్తి పొంది న్యాయవ్యవస్థలో భాగస్వామ్యం కావాలని జె సి రాజు కోరారు.

కొట్యాడలో సామాజిక భవనానికి భూమి పూజ

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండలంలోని కొట్యాడ గ్రామం ఎస్సీ కాలనీలో బిఆర్ అంబేద్కర్ సామాజిక భవనానికి ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంపీపీ నిధుల నుంచి సుమారు ఆరు లక్షల రూపాయలు నిధులతో బిఆర్ అంబేద్కర్ సామాజిక భావన నిర్మాణానికి పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కాలంలో కొట్యాడ ఎస్సీ కాలనీ ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోలేదు అని అన్నారు సుమారు 50 కుటుంబాలు ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి ఈ సామాజిక భవనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్యాడా దేవి, మహేష్, జగన్నాథం, తమ్ముడు, న్యాయవాది అచ్చిబాబు, మద్దిల తాతబాబు, ఎద్దు అప్పారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్‌పై హర్షం

విశాలాంధ్ర-భోగాపురం: గత 22 ఏళ్లుగా వైద్య శాఖలో పనిచేస్తున్న 2146 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ గురువారం జి.ఓ.30.31 జారీ చేయడంపై ఏ.పి.ఎన్.జి.ఓ. భోగాపురం తాలూకా అధ్యక్షులు కొమ్మూరు దుర్గారావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాద యాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొన్నారని అన్నారు. ఉమ్మడి విజయనగరంలో 156 మంది వైద్య ఉద్యోగులు రెగ్యులర్ అయ్యారని అన్నారు. వీరికి ఏప్రిల్ 1 వ తేదీ నుండి కొత్త పే స్కేల్స్ వర్తిస్తాయని దుర్గారావు అన్నారు.. గత 22 ఏళ్లుగా ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసము ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పట్టుదలతో రెగ్యులర్ చేసి చూపించారని అన్నారు.1207 జి. ఓ లో రిక్రూట్మెంట్ అయిన 620 మంది కాంట్రాక్టు ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఎఆర్‌పేటలో నారీశక్తి ఫిట్‌నెస్ రన్

విశాలాంధ్ర-జామి: మండలంలోని అన్నంరాజుపేటలో శుక్రవారం నారీశక్తి ఫిట్‌నెస్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ యువకేంద్రం జిల్లా కోఆర్డినేటర్ వెంకట్ ఉజ్వల్ ఆదేశాల మేరకు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గజపతినగరంబ్లాక్‌కు సంభదించిన కార్యకర్త బోనిమల్లీశ్వరి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.బాలికల్లో క్రీడా సంస్కృతిని,స్ఫూర్తి పెంపొం దించడానికి ఈకార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతీ విభాగంలో నేడు మహిళలు ముందున్నారన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసారు.

ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న

యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం 20వ డివిజన్ బుచ్చన్నకోనేరు వద్ద ఉన్న ఉమామహేశ్వర ఆలయాన్ని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ నిర్వహణ కమిటీ ప్రతినిధులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఆలయ పూజారి సుసరాపు శ్రీనివాస శర్మ విక్రమ్ పరమ శివుని దర్శనం చేయించి, ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ గత ఏడాది శివరాత్రి సమయంలో ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభించి, ఈ శివరాత్రి నాటికి ఆలయాన్ని భక్తులకు అందుబాటులో తీసుకురావడంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు చేసిన కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. ఆ పరమ శివుడు అనుగ్రహంతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ.. ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు కనకల కృష్ణ, ఏర్నింటి నర్సింగరావు, ఆలయ కమిటీ సభ్యులు మద్దిల అప్పలనాయుడు, కొప్పెల రాము, బోని పైడి, బడిగంటి ప్రకాష్, కనకల సత్తిబాబు, కరుబుక్త రాజేష్ పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల బరిలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పోటీ చేస్తుందని కామ్రేడ్ పి సంగం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడండి-రాజ్యాంగాన్ని కాపాడండి బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించండి. 70 ఏళ్ల స్వాతంత్ర భారతంలో ఎన్నడూ చూడని విధంగా పార్లమెంటు సభ్యులను బహిష్కరించి, ప్రతిపక్షం లేని పార్లమెంటులో తమ అనుకున్న విధానాలను రుద్దుతున్నారు, పార్లమెంటు కు జవాబుదారితనం లేకుండా విస్తృత ప్రజానీకానికి సంబంధించిన సమస్యలను ఏకపక్షంగా ప్రజలపై రుద్దుతున్నారన్నారు.మూడు వ్యవసాయ నల్ల చట్టాలు గాని, నూతన విద్య విధానం గాని, 2020 విద్యుత్తు చట్టం గానీ, నాలుగు లేబర్ కోడలు గాని, పౌరసత్వ సవరణ బిల్లు మొదలగున్నవి విస్తృత ప్రజానీకానికి సంబంధించిన ఈ సమస్యలను ఎట్లాంటి ప్రజాదర్బాల ను నిర్వహించకుండానే ప్రజలపై రుద్దుతున్నారు, ఉమ్మిడి పౌరస్మృతిని సమాజం ఆ స్థితికి చేరకముందే అస్సాంలో తమ ప్రభుత్వం ద్వారా పాస్ చేయించి దేశమంతటా వర్తింపజేసి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్నది, స్వాతంత్రం మనకు అందించిన రాజ్యాంగాన్ని వలసవాద రాజ్యాంగంగా అభివర్ణించి మనువాద రాజ్యాంగాన్ని అమలుకు ప్రయత్నం చేస్తుంది. గతంలో మోడీ నల్లధనాన్ని చేదించి వార్షికము ప్రతి పౌరుని ఖాతాలో 15 లక్షలు, రెండు కోట్ల ఉద్యోగాలు, 2024 నాటికి రైతు ఆదాయము రెండింతలు చేస్తామని ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టిస్తామని చేసిన వాగ్దానాలు బూటకము అన్నారు.ఈ నేపథ్యంలో ఈ సమస్యలపై మాట్లాడని ప్రాంతీయ పార్టీలు, వైసీపీ గాని టిడిపి గానీ, జనసేన గాని బిజెపితో జత కడుతున్నాయని, అందుచేత రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో బిజెపి దాని మిత్రపక్షాలను వ్యతిరేకంగా పార్వతిపురం నియోజకవర్గంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఎన్నికల్లో పోటీకి నిర్ణయించడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ తామడ సన్యాసిరావు, కామ్రేడ్ పెనుగుర్తి సంఘం, కామ్రేడ్ దున్న శ్రీనివాస్, కామ్రేడ్ పోతనపల్లి కామేశ్వరరావు, కామ్రేడ్ గంటా చిన్నారావు, కామ్రేడ్ రాయపల్లి సురేష్, మంగమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.

బహుళ పంటల విధానంతో జీవ వైవిధ్యం అభివృద్ధి

ప్రకృతి వ్యవసాయ రీజనల్ టెక్నికల్ లీడ్ అధికారి ప్రకాష్

విశాలాంధ్ర-పాచిపెంట: ఏదో ఒక పంటతో నేలను 365 రోజులు పాటు కప్పి ఉంచాలని అలా చేసినప్పుడే భూమిలో జీవవైవిధ్యం పెరిగి భూసార పరిరక్షణ జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ రీజనల్ టెక్నికల్ లీడ్ ఆఫీసర్ కే ప్రకాష్ అన్నారు. సరాయి వలస పనుకువలస గ్రామాలలో రైతులు కుమార్ మరియు సుకరమ్మ వేసిన ఏటీఎం పద్ధతి కూరగాయలను పరిశీలించారు అనంతరం రైతులతో మాట్లాడుతూ వేసవిలో సాగుభూమి ఏ పంట లేకుండా ఉన్నట్లయితే విపరీతమైన ఎండకు భూమిలో ఉన్న పోషకాలు నశించి సేంద్రియ పదార్థం శాతం తగ్గి భూసారం క్షీణిస్తుందని కాబట్టి ఏదో ఒక పంటతో భూమిని సంవత్సరం పొడవునా కప్పి ఉంచాలని తెలిపారు అంతేకాకుండా ఏకపంట విధానం కంటే బహుళ పంటలు పండించినట్లయితే భూమి లోపల మరియు జీవావరణం లో జీవ వైవిధ్యం పెరుగుతుందని మిత్ర పురుగుల సంఖ్య అధికమవుతుందని భూమి లోపల ఉపయోగపడే సూక్ష్మజీవులు సంఖ్య కోటానుకోట్లుగా వృద్ధి చెందుతుందని రైతుకు కూడా పలుపంటల విధానం వలన అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. కాబట్టి రైతులు విత్తన గుళికలు తయారు చేసుకుని ప్రస్తుతం ఉన్న పంట పూర్తి కాగానే డ్రై సోయింగ్ పద్ధతిలో భూమిలో తేమ లేకపోయినప్పటికీ విత్తనాలు చల్లుకునే విధానాన్ని రైతులకు తెలియజేయాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డివిజనల్ యాంకర్ యశోదమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టిక్కెట్‌కు దరఖాస్తుచేసిన పాట్నూరు

విశాలాంధ్ర-పార్వతీపురం: త్వరలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసేందుకు టికెట్ కోసం అధిష్టానానికి దరఖాస్తుచేసినట్లు పాట్నూరు కిరణ్ కుమార్ (రాజ్ కిరణ్) తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు కూడా కలిసినట్లు ఆయన తెలిపారు. మన్యం జిల్లాలోని కొమరాడకు చెందిన రాజ్ కిరణ్ విద్యావంతుడు. పార్వతీపురం నియోజకవర్గంలోని అన్ని పార్టీలు కూడా మాదిగ కులానికే ఇక్కడ సీటును కేటాయించడం జరుగుతున్నందున తాను టిక్కెట్ కోసం దరఖాస్తు చేసినట్లు చెప్పారు. తాను బొబ్బిలిలో నివాసం ఉంటున్నానని, సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూడా పోటీ చేసినట్లు చెప్పారు. తనకు కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నుండి అవకాశం కల్పిస్తుందనే ఆశాభావం వ్యక్తంచేశారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

డిఎంఓ డాక్టర్ జగన్ మోహనరావు

విశాలాంధ్ర-బెలగాం: ఆరోగ్య కార్యక్రమాలను పక్కగా నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. వీరఘట్టం మండలం బిటివాడ, వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గురువారం నిర్వహించిన ఆశా డే లో ఆయన పాల్గొని పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్త హీనతగా గుర్తించిన వారిని హీమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందే వరకు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. అదేవిధంగా ఐదేళ్ళ లోపు పిల్లల్లో పోషకాహార ఎదుగుదల లోపం గుర్తిస్తే వాటిని అధిగమించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. బాలికల ఆరోగ్యం, పౌష్టికాహారం, సరైన వివాహ వయస్సుపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. డ్రైడే కార్యక్రమాలు శాఖల సమన్వయంతో నిర్వహించి ప్రజలు పాటించేలా చైతన్యం కల్పించాలన్నారు. జ్వర నిర్ధారణ పరీక్షలు అందు బాటులో ఉంచాలన్నారు. అనంతరం అక్కడ ఆసుపత్రిలో వైద్య పరీక్షల కొరకు వచ్చిన వారితో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంఓ సూర్యనారాయణ, వైద్యాధికారులు పి. నిలీషా, పి. ఉమా మహేశ్వరి, సూపర్ వైజర్లు, ఎఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

కృషి సఖిలకు ప్రకృతి వ్యవసాయ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర -మక్కువ: మండలంలోని కవిరిపల్లి గ్రామంలో కృషిసఖి (వెలుగు విఓఏ) లకు మూడు రోజులు ప్రకృతి వ్యవసాయ సాగుపై ట్రైనర్ ఉర్లక నాగార్జున శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత, ఘన, ద్రవ జీవామృతం, కషాయాలు, ద్రావణాలు, మోడల్స్, నేల స్వభావం, ఆకృతి, నీటి యాజమాన్యం వంటి పద్ధతులు గురించి వారికి వివరించారు. నేటి ఆధునిక కాలంలో ప్రకృతి వ్యవసాయ సాగు వల్ల వచ్చే లాభాలను వివరించారు. చిన్న చిన్న కమతాల్లో కూడా సాగు వల్ల అధిక ఆదాయం వస్తుందని తెలిపారు.ఈశిక్షణ కార్యక్రమంలో సిరికి శశికళ, కర్ర సుబ్బమ్మ, నెల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ద్వారా కళ్లజోళ్లు పంపిణీ

విశాలాంధ్ర-బెలగాం : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జిల్లాలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వున్న సచివాలయంలో గతంలో నిర్వహించిన నేత్ర పరీక్షలలో భాగంగా దృష్టి దోషం వున్న వారికి కళ్లజోళ్ళు కోసం సిఫార్సు చేసిన వారందరికీ కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్నట్లు అలాగే జిల్లా వ్యాప్తంగా నేత్ర వైద్య సిబ్బంది ద్వారా ఉచిత కళ్ళజోళ్లు పంపిణీని జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్ర సిబ్బంది పర్యవేక్షణలో అంద చేయాలని జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి డా. నగేష్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో నేత్ర పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు అవసరం అయిన మొత్తం 1,922 మందికి ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేయనున్నట్లు అలాగే కంటి వ్యాధులు మరియు నేత్రదానంపై అవగాహన, వ్యాధులు రాకుండా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించాలని నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు, జిల్లా అంధత్వ నివారణ అధికారి డా. సుకుమార్ బాబు, నేత్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం: నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్నిరంగాల్లో ముందంజలో ఉన్నారని, సమాజ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పార్వతీపురం మన్యం జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఎన్ రాణి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పెన్షనర్స్ భవనంలో మహిళాదినోత్సవ వేడుకలను జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు సాధికారిత అధికారిని ఎం.ఎన్ రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలఆర్థిక అభివృద్ధి, మహిళా సాధికారిత,మహిళలు సాధిస్తున్న విజయాలను వివరించారు. మహిళలకు పురుషులతో సమానంగా ప్రాధాన్యత ఇచ్చినట్టు సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు. మహిళలకు కావలసిన పోషకాహార ప్రాధాన్యత గురించి, బాల్య వివాహాలు వలన మహిళలకు కలుగు నష్టాలు గురించి వివరించారు.మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు అహర్నిశలు శ్రమించి పనిచేయాలని సూచించారు.ఐసీడీఎస్ శాఖలో మహిళల భాగస్వామ్యంవల్ల గ్రామాల్లో మహిళలను చైతన్యం చేయాలని కోరారు.దిశ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లావణ్య దిశచట్టంగూర్చి,మహిళల సమస్యలు గూర్చి వివరించారు.ఎటువంటి సమస్య ఎదురైన సమస్య పరిష్కారం కోసం మహిళలు తోటిమహిళల సలహ తీసుకొని పరిష్కారం చేయాలని కోరారు.నేడు అన్ని రంగాల్లో, అన్ని శాఖలలో మహిళల అభివృద్ధిని వివరించారు.మహిళల రక్షణకు దిశ చట్టం అమలు తీరును వివరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రముఖ న్యాయవాది ఎస్ ప్రమీల మహిళల రక్షణకు ఉపయోగపడే చట్టాలు గూర్చి వివరించారు.వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులు పలు అంశాలపై మాట్లాడారు. ఐసీడీఎస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ మండలాల సిడిపిఓలు విజయగౌరీ, శ్రీనివాసరావు, సుగుణకుమారి, అనంతలక్ష్మి, సుశీలదేవీ, సుగుణకుమారి, సత్యవతి, మంగతాయారు, ఐసీడీఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడీకార్యకర్తలు ,సహాయకులు, ఐసీడీఎస్ కార్యాలయాల సిబ్బంది,మిషన్ వాత్సల్య మహిళా సిబ్బంది,తదితర్లు పాల్గొన్నారు.

కృషి విద్యానికేతన్లో మహిళాదినోత్సవ వేడుకలు

సీతానగరం: మండలంలోని గెడ్డలుప్పి కూడలివద్ద ఉన్న కృషి విద్యానికేతన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆంగ్ల అక్షరాలు ఐ ఓ డి అక్షరాలు తరహాలో విద్యార్థులంతా కూర్చొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవశ్యకతను వివరించారు.దీంతోపాటు ఇండియాలో వివిధ రంగాల్లో ప్రప్రధమ మహిళా మణుల చిత్రపటాలను ప్రదర్శించి విద్యార్థులతో వారి జీవితచరిత్రను, విజయాలను చెప్పించడం అందరినీ ఆకట్టుకుంది.నేడు అన్నిరంగాల్లో మహిళల అభివృద్ధిని,వారి యొక్క విశిష్టతను పాఠశాల కరెస్పాండెంటు ద్వారపురెడ్డి. శ్రీనివాసరావు వివరించారు.నేటి పోటీ ప్రపంచంలో బాలికలు కూడా ముందంజలో ఉంటున్నారని తెలిపాడు.మహిళా దినోత్సవం సందర్భంగా డిబేటింగ్ నిర్వహించగా విద్యార్థులు చాలా చక్కగా మాట్లాడారు. పిల్లలు ప్రదర్శన చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధి తోనే సమాజ అభివృద్ధి : ఎంపీపీ

కురుపాం: మహిళలు అభివృద్ధి ద్వారా నే సమాజం అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు.శుక్రవారం యన్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని గొటివాడ పంచాయతీ నేరేడు వలస లో ఘనంగా నిర్వహించారు. గోటి వాడ సర్పంచ్ తిమ్మక తట్టమ్మ అధ్యక్షత వహించారు , ఎంపీపీ మాట్లాడుతూ మహిళ చైతన్యం మరియు మహిళ అభివృద్ధి తోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు , జడ్పీటీసీ జి సుజాత మాట్లాడుతూ మహిళ లు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, గొటివాడ పంచాయితీ కురుపాం మండలం తో పాటు కురుపాం నియోజకవర్గం కూడా మహిళ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో వెళ్తుందని వక్తలు అన్నారు , ఈ కార్యక్రమంలో కురుపాం పంచాయతీ సర్పంచ్ శ్ సుజాత, గోటి వాడ ఎంపిటిసి టిమ్మక .సునీత , కురుపాం ఎంపీటిసి సంతోషి , కిచ్చాడ సర్పంచ్, కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ , మాజీ ఎంపిటిసి పువ్వుల చంద్రయ్య వైఎస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు సెట్టి నాగేశ్వరరావు , మహిళ సంఘాల సభ్యులు, యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, సొసైటీ సభ్యులు లక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మహిళ ప్రతినిధులకు సత్కరించటం సన్మానం చేశారు.

శ్రామిక మహిళల పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి

మక్కువ : మండలంలో అంతర్జాతీయ మహిళ పోరాట దినం దుగ్గేరులో ఆదివాసీ భవన్ వద్ద స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో యు.మరియమ్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్యవక్తగా విచ్చేసినటువంటి స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమ్మాజీ మాట్లాడుతూ 1910లో క్లారా జట్కిన్ కోపెన్ హాగ్ లో జరుగుతున్నటువంటి సభలో ఈ మహిళ పోరాట దినాన్ని ప్రతిపాదించిందని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు తమ సమస్యలను పై చర్చించుకుని మరింత స్ఫూర్తివంతంగా మహిళలపై జరుగుతున్న దోపిడీ, అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈరోజు నాటుసారా, గంజాయి, మాదకద్రవ్యాలు గ్రామాలలో విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయని వీటికి బానిసలైన పురుషులు కుటుంబాన్ని పిల్లలను పట్టించుకోకుండా వాటి మత్తులో మునిగితేలుతున్నారని వీటిని కంట్రోల్ చేయాల్సిన ప్రభుత్వాలు నామమాత్రంగానే వ్యవహరిస్తున్నాయని, కావున ఇటువంటి వాటికి వ్యతిరేకంగా మహిళలే పోరాటపదంలోకి నడవాలని మన కుటుంబాల బాగు కోసం మన గ్రామాల బాగు కోసం నడుం బిగించి ఈ మాదక ద్రవ్యాలను గ్రామాలనుంచి పారద్రోలాలని మహిళలకు పిలుపునిచ్చారు. అలాగే కొందరు మహిళలను పురుషులను వేరుచేసి సమస్యను వాళ్ల వరకే పరిమితం చేస్తున్నారని సమాజంలోని సమస్యలపై పురుషులతో కలిసి పోరాడుతూనే ప్రత్యేకంగా మహిళలపై జరుగుతున్న వరకట్న వేధింపులు, అధిక పని ఒత్తిడి, దోపిడి, పీడనలకు వ్యతిరేకంగా పోరాడాలని అదే మహిళల విముక్తికి పరిష్కార మార్గమని అన్నారు.పిడిఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వి. లక్ష్మి మాట్లాడుతూ స్కూళ్లలో కాలేజీల్లో చదువుతున్న అమ్మాయిలు చాలా తేలికగా మాయమాటలకు లోబడి చదువులను నాశనం చేసుకుంటున్నారని తరువాత ఆ విషయం తెలిసేటప్పటికా బాధపడినా పరిస్థితులు చేజారిపోతున్నాయన్నారు. ఈ రోజు టీవీల్లో, సినిమాల్లో కనిపిస్తున్న వస్తు వ్యామోహ సంస్కృతికి యువత అలవాటు పడిందని ఆ యూజ్ అండ్ త్రో విధానమే సరైనది అని అనుకుంటున్నారని దాని స్థానంలో విలువలతో కూడిన సంస్కృతి సాంప్రదాయాలను అభివృద్ధి చేసినప్పుడే యువతను ఈ పెడధోరణుల నుంచి రక్షించుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమానికి స్త్రీ విముక్తి సంఘటన నాయకులు జయసుధ, అమ్ముడమ్మా, రైతుకూలీ సంఘం గ్రామ పెద్ద గంగయ్య, గిరిజన సంఘం నాయకులు మర్రి చెంచు తదితరులు పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి 150 మంది మహిళలు పాల్గొన్నారు.

ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం



కురుపాం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి డా నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలుకు ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 40 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 16 మందికి దృష్టి దోషం గుర్తించి వారికి ఉచితంగా కళ్ల జోళ్లు, 15 మంది అంతర కుసుమం(కాట్రాక్ట్)వున్న వారికి శస్త్ర చికిత్సలు కోసం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించారు. అలానే సాధారణ వ్యాధులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. కంటి చూపు కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధులు రాకుండా జాగ్రత్తలు, నేత్ర దానం పై అవగాహన తదితర అంశాలపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర రజనీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-రాజాం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ రాజాం వారి ఆధ్వర్యం లో నాశ పార్వతి, ముడిదాన లక్ష్మి కుమారి, గుణాపు భారతి, తలచింతల శారదా కుమారి, ఈసరి స్వర్ణ, సింబలా కృష్ణవేణి లకు ఘనంగా అధ్యక్షులు నక్క తవిటియ్య, ప్రధాన కార్యదర్శి అల్లిన తవిటిరావు, ఉపాధ్యక్షులు గుణాన సింహాచలం జాయింట్ సెక్రటరీ బూర అప్పారావు, గౌరవ అధ్యక్షులు మైలపల్లి సింహాచలం, ఎంఈఓ లు ప్రసాదరావు, దుర్గారావు, శాంతకుమారి వారు పాల్గొని, మహిళలు సమాజ అభివృద్ధికి చాలా అవసరం అని, మహిళలు అన్ని రంగాలలో సాధికారిత సాధించాలని వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో సన్మానగ్రహీత భర్త లు మరియు త్రినాద్ లు,బుద్ధుదు,జయకృష్ణ, కృష్ణ, దాలియ్య, అప్పన్న, సుదర్శన, సూర్యనారాయణ ఉషారాణి, ప్రతిభాభారతి మొదలైన సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు..

10న మన్యం బంద్



విశాలాంధ్ర-సీతంపేట: ఆదివాసి హక్కుల రక్షణ కై ఈనెల మార్చి 10న జరుతున్న మన్యం బంద్ కు మద్దత్తు గా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆదివాసి జనరక్షణ దీక్షలు ప్రారం భించిన సిపిఎం సీనియర్ నాయకులు ఎం. కృష్ణ మూర్తి. మన్యం ప్రాంతంలో పూర్తిస్థాయిలో అభివృద్ధికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను విడుదల చేసి అభివృద్ధి కి చేయూత అందించాలని, ఆదివాసీలు పండిస్తున్న గిరిజన ఉత్పత్తులు జిసిసి మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగపరచాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రోత్సాహకాలు అందించి వారికి అండగా ప్రభుత్వాలు ఉండాలని తెలిపారు. అదేవిధంగా మన్యం బంద్ విజయవంతం అయ్యేవిధంగా అందరూ కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎం. తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

తారాపురంలో టీకాల లచ్చన్న స్వామికి పూజలు



విశాలాంధ్ర - రామభద్రపురం: మహా శివరాత్రి సందర్భంగా తారా పురం గ్రామంలో జాతీయ రహదారి పక్కన ఉన్న టీకాల లచ్చన్నస్వామి గుడి వద్ద శుక్రవారం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే చుట్టుపక్క గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు భారీగా అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం మండలంలో ఘనంగా మహాశివరాత్రి పూజలు



విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండలంలో ఘనంగా మహాశివరాత్రి పూజలు. భక్తులతో కీటకటిలాడిన శివాలయాలు. గుమ్మ లక్ష్మీపురం మండలంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతూ దర్శనమిచ్చాయి. శుక్రవారం వేకువ జామున రెండు గంటల నుండి ప్రతి దేవాలయంలోనూ భక్తులు పూజల కోసం ఎగబడ్డారు. మండలంలోని శివాలయాల్లోనే కాకుండా కురుపాం మండలం గుమ్మ గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయం, కొమరాడ మండలంలో వెలసిఉన్న గుంప శివాలయంలోనూ భక్తులు వేలల్లో పాల్గొని శివుని పూజలు అందుకున్నారు. అలాగే గుమ్మలక్ష్మీ పురం మండల కేంద్రంలో ఉన్న శ్రీ కైలాసనాథ స్వామి శివాలయం, నామాలేశ్వరుని శివాల యం, బొడ్డిది జంక్షన్ లో ఉన్న శివాలయం, అలాగే కురుపాం మండలం గొత్తిలి జంక్షన్ లో ఉన్న శివాలయం, ఎలివిన్ పేటలో ఉన్న శివాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుని పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు తమ కోరికలను నెరవేర్చాలని శివున్ని వేడుకున్నారు. అలాగే గుమ్మ గ్రామంలో నేటి నుండే త్రిరాత్రి యాత్ర మహోత్సవాలను జరుపుతున్నట్లు కమిటీ తెలిపింది.

రామతీర్థానికి పోటెత్తిన భక్తజనం



విశాలాంధ్ర-నెల్లిమర్ల: రామతీర్థంలో శివరాత్రి ఉత్సవాలకు శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి వేలాది మంది భక్తులు రామతీర్థం చేరుకుని రామ పుష్కరిణిలో స్నానం ఆచరించి రామచంద్ర ప్రభువుని దర్శించుకున్నారు. అనంతరం క్షేత్రపాలకులు సదాశివ స్వామిని దర్శించుకున్నారు. భక్తులు దర్శనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా దేవదాయశాఖ బారీకేడ్లు, టెంట్లు ఎర్పాటు చేసింది. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ గోవిందరావు ఆధ్వర్యంలో సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ రామగణేష్ బందోబస్తు నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాలకు రామతీర్థం చేరుకోవడానికి విజయనగరం, శ్రీకాకుళం బస్సు డిపోల నుంచి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు నడిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఒడిషా రాష్ట్రం నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై రామస్వామిని దర్శించుకున్నారు. శివరాత్రి ఉత్సవాలను ఆలయ ఇఓ ఇ శ్రీనివాసరావు పర్యవేక్షించారు. శుక్ర, శనివారాలలో రెండున్నర లక్షలు భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.

దీంతోపాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో సుమారు 200 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. భక్తులు మెట్లు ఎక్కి దిగే మార్గంలో ప్రత్యేక రైలింగ్ లు ఏర్పాటు చేశారు.

దారగంగమ్మ లోయ వద్ద ప్రత్యేక బారికేడ్లు..

ధారగంగమ్మ లోయ వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చక్కటి ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ రామకృష్ణ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన నూతన మెట్లు మార్గం ఈ ఏడాది భక్తులకు చాలా ఉపయోగకరంగా ఉందని పుణ్యగిరి వెళ్లి వస్తున్న భక్తులు వ్యాఖ్యానించారు. నూతన మెట్ల మార్గం ఏర్పాటుతో తోపులాటలు కూడా దాదాపు ఉండవని పలువురు అంటున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ఏఈ రవి తన సిబ్బందితో ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. శనివారం తెల్లవారుజాము నుండి జాగరణ స్నానాలు, స్వామిని దర్శించుకునేందుకు 60వేల మందికి పైగా భక్తులు తరలివచ్చే ఈ జాతరకు పులిహార, మంచినీరు, మజ్జిగ వంటివి ఉచితంగా పంపిణీ చేపట్టేందుకు స్వచ్ఛంద సంస్థల సభ్యులు సిద్ధమయ్యారు.

పుణ్యగిరిలో మహా శివరాత్రి దర్శనాలు ప్రారంభం

భక్తుల తాకిడికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసాం : చైర్మన్,ఈఓ



శృంగవరపుకోట : దక్షిణ కాశీగా పేరుగాంచిన శృంగవరపుకోట శివారున ఉన్న పుణ్యగిరిలోని శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా భక్తుల దర్శనాలు శుక్రవారం తెల్లవారుజాము నుంచి ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకులు లట్టాల మణిశర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేక పూజలు ఘనంగా జరుగుతున్నాయి. కాగా శుక్రవారం మహా శివరాత్రి పర్వదినంతో పాటు తదుపరి శనివారం జాగరణ స్నానాలు చేసి శివుడ్ని దర్శించుకు నేందుకు వచ్చే లక్ష మంది భక్తులకు సరిపడా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, ఈవో వాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ముఖ్యంగా దారగంగమ్మ లోయ, పుట్టుధార వద్ద మహిళలకు ఎటువంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా పోలీసులతో పాటు ఎన్సీసీ క్యాడెట్లు, వాలంటీర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అదే విధంగా భక్తుల ఆరోగ్యం పరిరక్షించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పలుచోట్ల ఉచిత శిబిరాలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ డిఎం రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు సర్వీసులు తిరుగుతున్నాయి. పుణ్యగిరి జాతరకు సంబంధించి తహసిల్దార్ కిరణ్ కుమార్ ఎప్పటికప్పుడు తన సిబ్బందితో పాటు ఇతర శాఖల సిబ్బందితో పర్యవేక్షణ జరుపుతున్నారు.

శివనామస్మరణతో హోరెత్తిన శైవక్షేత్రాలు



సీతానగరం: మండలంలోని శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఓం నమఃశివాయ హరహర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో భక్తులు క్యూలో నిలబడి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. వేకువజామునుండే భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలకు విచ్చేసి పూజలు నిర్వహిం చారు. మండలంలోని సీతానగరం శ్రీ సువర్ణముఖేశ్వర స్వామి ఆలయంలో, ఆంజనేయకూడలివద్దఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాల్లో,కాసాపేటలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామిఆలయంలో, గుచ్చిమి శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో, మరిపివలసలోని శ్రీభువనేశ్వరస్వామి ఆలయంలో, నిడగల్లు, బూర్జలలో పురాతన శివాలయాల్లో, సుమిత్రపురం, తామర ఖండి, లచ్చయ్యపేట, జానుమల్లువలస, గాదెలవలస, గెద్దలుప్పి తదితర గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అర్చకులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చాలాచోట్ల అన్న సంతర్పణ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. కొన్నిచోట్ల భక్తులు, కమిటీసభ్యులు పులిహోరా ప్రసాదాలు అందజేశారు.సీతానగరంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలోవాసవి క్లబ్ కమిటీ సభ్యులు అరిశెట్టి గోవిందరావు, మమ్ముల విశ్వేశ్వర రావు, ఆరిశెట్టి సత్యనారాయణ, కూర్మదాసు లక్ష్మణరావు, కూర్మదాసు శ్రీనివాసరావు, వాసు, దేముడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన శ్రీసన్యాసేశ్వరస్వామి ఆలయం

విస్తృత ఏర్పాట్లతో తప్పిన తొక్కిసలాటలు

శృంగవరపుకోట : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మవరంలోని శ్రీసన్యాసేశ్వరస్వామి ఆలయం శుక్రవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహాశివరాత్రి జాతర రోజున సన్యాసేశ్వరస్వామిని దర్శిస్తే సకల పాపాలు తొలగిపోతాయని, పిల్లలు లేని దంపతులకు సంతానప్రాప్తి సిద్ధిస్తుందని భక్తులకు ప్రగాఢ విశ్వాసం. దీంతో విజయనగరం, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటూ ఒరిస్సా రాష్ట్రం నుంచి కూడా ఈసారి శివరాత్రి రోజునే వేలాదిగా భక్తులు తరలివచ్చి సన్యాసేశ్వరస్వామిని దర్శించుకు నేందుకు బారులు తీరారు. ఎన్సీసీ క్యాడెట్లు, ఆలయ సిబ్బంది, పోలీసు భారీ బందోబస్తు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటుతో ఇక్కట్లు తప్పాయని భక్తులు వ్యాఖ్యానించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వైవీ రమణి, ఈఓ కీర్తి ఆదినారాయణ కట్టుదిట్టమైన ఏర్పాట్లు సత్ఫలితాలనిచ్చాయి.

ఆయూష్ శాఖా ఆధ్వర్యంలో భక్తులు వైద్య సేవలు

బాడంగి: మహ శివరాత్రిని పురస్కరించు కుని భక్తులకు ఆయూష్ శాఖా వైద్య సిబ్బంది శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని బాడంగి శివాలయం దగ్గరలో నిర్వహించారు. సుమారు 90 మంది కి ఆయూష్ డాక్టర్ ఉమాదేవి చికిత్స అందించారు. భక్తులకు వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆమె తెలియచేసారు. రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా వేసవికాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె తెలియచేసారు. కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయంలో భక్తులకు వైద్యశిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని పురాతన శివాలయంలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం జామి ఆయుష్ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన 79మంది భక్తులు తమ ఆరోగ్య తనిఖీలను నిర్వహించుకున్నారు. ఆయుష్ వైద్యుడు డా. విజయ్ భక్తులను తనిఖీ చేసి వారికి అవసరమైన హెూమియో మందులను ఉచితంగా అందజేసారు.

ఘనంగా ఉమావీరేశ్వరఆశ్రమంలో లక్షపత్రిపూజ

విశాలాంధ్ర-జామి: మండలంలోని రామభద్రపుర అగ్రహారంలో ఉన్న శ్రీఉమా వీరేశ్వరస్వామి ఆశ్రమంలో మహాశివునికి పూజలు ఘనంగా జరిగాయి. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం రాత్రి 8.30 గంటలకు లక్ష పత్రి పూజను అలాగే ఏకాదశ రుద్రం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమాధిపతి సాయినాన్న ఆధ్వర్యంలో ఈపూజలు లింగోద్భవ సయమైన అర్ధరాత్రి 12గంటల వరకు జరిపించారు. ఈపూజలకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. అలాగే జాగరణ కార్యక్రమాన్ని పర్తి చేసారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలను ఆశ్రమంలో సాయినాన్న ఏర్పాటు చేయించారు.

11న నాలుగోవిడత చేయూత నిధులు జమ

వెలుగు ఏపిఎం

విశాలాంధ్ర-సీతానగరం: వైఎస్సార్ చేయూత పథకం నాలుగో విడత నిధులు విడుదల కార్యక్రమం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 11న సాయంత్రం జరుగుతోందని వెలుగు సహాయ ప్రోగ్రామ్ అధికారి తేలు శ్రీరాములునాయుడు చెప్పారు. ఎమ్మెల్యే జోగారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా ప్రారంభం చేస్తారని తెలిపారు. ఆయనతోపాటు జిల్లా వెలుగు పథక సంచాలకులు సత్యంనాయుడు, మండల ప్రజా ప్రతినిదులు,అధికారులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గురువారం అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేయూత నిధులను మీటనొక్కిప్రారంభం చేయగా,జిల్లా స్థాయిలో కూడా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ , జిల్లా వెలుగు పిడిలు ప్రారంభం చేసారని తెలిపారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే మూడుసార్లు 45ఏళ్లు దాటిన మహిళలకు రూ.18, 750/-రూపాయల చొప్పున జమచేసిన సంగతి తెలిసిందేనని చెప్పారు. నేడు నాలుగో విడత పంపిణీకు ఏర్పాట్లు చేస్తున్నారు.మండలంలోని కొత్తవారు 472మంది, పాతవారు 4958మంది కలిపి 5430మందికి 10.18కోట్ల రూపాయల నగదును జమ చేయడం జరుగుతుందన్నారు.సోమవారం జరిగే సమావేశానికి 5430 మంది మహిళలు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా పార్వతీపురం పురపాలక సంఘంలో 2734మందికి 5.13కోట్ల రూపాయలు, పార్వతీపురం మండలంలో 5362మందికి 10.43కోట్ల రూపాయలు, బలిజిపేట మండలంలో 5655మందికి 10.60కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పార్వతీపురం నియోజక వర్గంలోని 19వేల 381మందికి 36.34కోట్ల రూపాయలు నాలుగో విడత పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే

మహిళల కోసం 'కలలకు రెక్కలు' గ్యారెంటీ పథకం

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



విశాలాంధ్ర-శృంగవరపుకోట : మహిళా సాధికారత కోసం "కలలకు రెక్కలు" అనే సరికొత్త పథకాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వెల్లడించారు. శృంగవరపుకోట మండల కేంద్రంలో ఉన్న అన్న క్యాంటీన్ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆమె మాట్లాడూతూ ఆంధ్రప్రదేశ్లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో ఈ నూతన పథకాన్ని తీసుకొని వచ్చారన్నారు. ఏపీలో మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంక్ లోన్ కు తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత(హామీ) వహిస్తుందన్నారు. ఈ పథకం కింద కోర్సుల కోసం మహిళలు తీసుకునే మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టిడిపి - జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ పథకం ద్వారా ఏ తెలుగింటి ఆడబిడ్డ కూడా నిధుల కొరత కారణంగా తమ కలలతో రాజీ పడాల్సిన అవసరం లేదు. ఈ పథకం కింద అర్హత ఉన్న మహిళలందరూ దేశంలో ఎక్కడైనా తమకు నచ్చిన ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసించవచ్చు. 2024 జూన్ లో టిడిపి - జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుంది. అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకున్న మహిళలు తమ సమీపంలోని నోటిఫైడ్ బ్యాంకుకు వెళ్లి తర్వాత ప్రక్రియని పూర్తి చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ లింకు పొందడానికి 92612 92612 కు మిస్ కాల్ ఇవ్వండి. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నేతలు బీశెట్టి అరుణ, మాజీ ఎంపీటీసి గన్ను బంగారమ్మ, పొలిమేర కనక మహాలక్ష్మి, బోనంగి జ్యోతి, పెదగాడ లక్ష్మి, మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పార్వతీపురం వైసీపీ టికెట్... సిటింగ్ ఎమ్మెల్యే అలజంగికే అవకాశం!

- ఇప్పటికే ఆశావాహులను అధిష్టానం బుజ్జగింపులు
- రెండోసారి గెలుపునకై పక్కా ప్రణాళికతో సిద్ధం



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రస్తుత ఎమ్మెల్యే అలజంగి జోగారావు కు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకు రెండవసారి పార్వతీపురం అసెంబ్లీ టికెట్ ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం లైన్ క్లియర్ చేసినట్లు విశ్వసనీయసమాచారం. ఏప్రిల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి వైసిపి, టిడిపి పార్టీలు రాష్ట్రంలో పలు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన విషయం మనకు తెలిసిందే. పార్వతీపురం మన్యం జిల్లాలోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు గాను వైసీపీ పార్టీ సాలూరు నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొరను, కురుపాం నియోజకవర్గానికి ప్రస్తుత శాసనసభ్యులు పాముల పుష్ప శ్రీవాణిని, పాలకొండ నియోజకవర్గం నుంచి ప్రస్తుత శాసనసభ్యులు కళావతిని 2024 ఎన్నికల బరిలో దించేందుకు పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు జిల్లా ప్రజలంతా మాట్లాడుకకుంటున్నారు. పార్వతీపురం నియోజకవర్గం నుంచి ప్రస్తుతం శాసనసభ్యులుగా ఉన్న అలజంగి జోగారావుకు టికెట్ ఇప్పటికీ పార్టీ ఎందుకు ప్రకటించడం లేదన్న సందేహం ఇటు పార్టీవర్గాలలోనూ, అటు నియోజకవర్గ ప్రజల్లోనూ నెలకొంది. ఈ విషయంలో ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో ప్రస్తుత శాసనసభ్యులకు టిక్కెటురాదని, టిడ్కోచైర్మన్ జమ్మానకు వస్తుందని పలువురు వాదిస్తూ దీనిపై ఎవరకు వారు అన్నట్లు ప్రచారం చేస్తున్నారు కూడా. అయితే పార్వతీపురం నియోజకవర్గానికి టికెట్ ఖరారు చేసే విషయంలో వైసిపి అధిష్టానం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చిందన్న వార్త నియోజకవర్గంలో గుసగుసలాడుతుంది. ఏప్రిల్ నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు మనోధర్యం, ఆత్మధైర్యంతో పాటు ప్రజా అభిమానం కలిగిన నాయకునికే టికెట్ ఇవ్వాలన్న ఆలోచనలో పార్టీ పడటంతో ఈనియోజకవర్గంలో మరల వైసిపి జెండా ఎగరవేయాలంటే అలజంగి జోగారావే సమర్ధుడైన నాయకుడని పలు సర్వేలలో వచ్చిన అభిప్రాయాలను పార్టీ పరిగణలోకి తీసుకొని అలజంగికే తిరిగి టికెట్టు ప్రకటించేందుకు సిద్ధమైంది. అయితే ఈనియోజకవర్గం నుంచి వైసిపి పార్టీ టిక్కెట్ కోసం ప్రస్తుత టిడ్కో చైర్మన్ జమ్మాన. ప్రసన్నకుమార్, మాజీ శాసన సభ్యురాలు సవరపు జయమణిలు కూడా ఆశిస్తున్నారు. అయితే పార్టీ అధిష్టానం ఆదేశాలనుసారం రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆశావాహులు ఇరువురితో సంప్రదింపులు జరిపి, వారికి నచ్చజెప్పి ఈసారి అలజంగి జోగారావుకే పార్టీ టికెట్ ఇచ్చేందుకు అధిష్టానం సుముఖంగా ఉందని నియోజక వర్గంలోని ద్వితీయశ్రేణి నాయకులు చెబుతున్నారు. సిటింగ్ ఎమ్మెల్యే అలజంగి జోగారావుకు మీ సహాయ సహకారాలు అందించి పార్వతీపురం శాసనసభ్యునిగా రెండవసారి అసెంబ్లీకి పంపిస్తే అధిష్టానం మీసేవలను గుర్తించి ఉన్నత పదవులను మీకు ఇవ్వటం జరుగుతుందని చెప్పడంతో ఆశావాహులు ఇరువురు కూడా వారి మద్దతును అలజంగి జోగారావుకే తెలిపినట్లుగా వినికిడి. దీనితో అలజంగి జోగారావుకు పార్వతీపురం ఎమ్మెల్యేగా రెండవసారి పోటీ చేసేందుకు లయన్ క్లియర్ అయిందన్న విషయం నియోజకవర్గ నాయకుల్లో ఆనందాన్ని కలిగిస్తుంది. ఇదే తరుణంలో ప్రస్తుత శాసనసభ్యులు జోగారావుకి కూడా త్వరలో జరగబోయే ఎన్నికలలో నియోజక వర్గంలో అసహనంతో ఉన్న పార్టీ క్యాడర్ ను కలుపుకొని ఎన్నికలకు వెళ్లాలని అధిష్టాన పెద్దలు సూచించినట్లు సమాచారం. ఇదిఇలా ఉండగా పార్వతీపురం నియోజకవర్గానికి ఒకచరిత్ర కలదని ఉప ఎన్నికలలో తప్ప సాధారణఎన్నికలలో నాటినుంచి నేటివరకు ఎవరూ కూడా రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన దాఖలాలు లేవని రాజకీయ పెద్దల మాట. ఈవిషయాన్ని విపులీకరిస్తే నాటి చీకటి పరశురాంనాయుడు, మరిశర్ల వెంకట రామినాయుడు, మరిశర్ల. శివున్నాయుడు, యర్రా కృష్ణమూర్తి, యర్రా అన్నపూర్ణమ్మ, శత్రుచర్ల విజయరామరాజు, సవరపు జయమణి, బొబ్బిలి చిరంజీవులు వీరెవరుకూడా రెండవసారి టికెట్ తెచ్చుకొని గెలుపొందిన దాఖలాలు ఈనియోజకవర్గంలో లేవు. రెండవసారి టికెట్ లభించిన అలజంగి జోగారావును సునాయాసంగా రెండవసారి గెలిపించుకొని నియోజకవర్గ రికార్డును తిరిగి రాయడం జరుగుతుందని నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా అలజంగి జోగారావుకు రెండవసారి టిక్కెటును పార్టీ అధిష్టానం ఖరారు చేసిందని, ఆయన గెలుపుకోసం వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిదులు, కార్యకర్తలు, అలజంగి అభిమానులుఅంతా కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పడం గమనార్హం. అధికారికంగా మరో రెండురోజుల్లో అభ్యర్థి ప్రకటన, మరో నాలుగు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నందున ఉత్కంఠకు తెరపడనుంది.

వైసీపీని వీడి టీడీపీలోకి పలు కుటుంబాలు...



విశాలాంధ్ర-తెర్లాం: పాములవలస వైస్ సర్పంచ్ పుట్టపు లక్ష్మి వైసీపిని వీడి గురువారం టిడిపి పార్టీలో చేరారు. వీరితోపాటు పలు కుటుంబాలు పార్టీలో చేరారు. వారికి మాజీ శాసనసభ్యులు తెంటు లక్ష్ము నాయుడు, జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పుట్టపు. సత్యాన్నారాయణ, బత్తుల సురేష్, పుట్టపు వెంకటరమణ, కాళ్ళ సూర్యనారాయణ, కాళ్ళ తవుడు, కాళ్ళ సింహాద్రి, పుట్టపు సన్యాసిరావు, పుట్టపు సత్యాన్నారాయణ, పుట్టావు నరసింగరావు, పుట్టపు చిన్న నరసింగారావు, పుట్టపు రాంబాబు కుటుంభాలు టిడిపి పార్టీ లో చేరారు. వారితో పాటు మండల నాయకులు కూడా పాల్గొన్నారు.

జపనీస్స్థాయిలలో భాషపై శిక్షణ ఉపాధి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నావిస్ హెచ్ఆర్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం జీఎన్ఎమ్ బిఎస్సి నర్సింగ్ చదివిన వారికి జపానీస్ భాష ఎన్5, ఎన్4, ఎన్3 స్థాయిలలో నేర్పించి, వారికి జపాన్ దేశంలో నర్సులుగా ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యూ.సాయి కుమార్ తెలిపారు. అభ్యర్థులు జపాన్ దేశంలో పనిచేయడానికి ఆసక్తి గల 32 సంవత్సరాలు లోపు వయసు ఉన్న అభ్యర్థుల అర్హులని, శిక్షణ కాలం 6 నెలలు అని, శిక్షణ నావిస్ హెచ్ఆర్ బెంగళూరులో జరుగుతుందని, శిక్షణ ఫీజు 3,50,000 అని, పాక్షిక శిక్షణ రుసుం 50వేలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 25,000 రూపాయిలు చెల్లిస్తుందని మిగిలిన 25,000 రూపాయిలు అభ్యర్థి చెల్లించాలని మిగిలిన 3,00,000 రూపాయలు మూడు విడతలుగా అభ్యర్థి చెల్లించాల్సిందిగా తెలియజేసారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జపాన్ దేశం నందు ఉద్యోగ అవకాశం కల్పించటానికి కావాల్సిన సాధుపాయాలు ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నావిస్ హెచ్ఆర్ పర్యావేక్షితుందని ఉద్యోగం పొందిన అభ్యర్థి జీతం 1,10,000 నుండి 1.40,000 వరకు ఉంటుంది అని తెలియజేసారు. ఆసక్తి కలిగిన వారు వెబ్సైట్లో ఏపీ ఎస్ ఎస్ డి ఎస్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9676965949 ను సంప్రదించాలన్నారు.

అంతా.. నా ఇష్టం

ఎల్లారమ్మ ఆలయ ఇవో తీరిది.. మీడియాకు దూరంగా ప్రమాణ స్వీకారం





విశాలాంధ్ర-జామి : ఆయన ఉత్తరాంధ్రలో పేరెన్నిక గన్న జామి శ్రీఎల్లారమ్మ ఆలయానికి దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి. ఆలయఅభివృద్ధికి, భక్తులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఆయన నిత్యం సేవలుఅందించాలి. కానీ ఆయన తను అధికారిననే విషయం మరిచినట్లున్నారు. బాధ్యతలను పక్కనబెట్టి తనకు నచ్చినట్లు వ్యవహరిస్తుంటారు. గత మూడేళ్ళగా ఆయన ఆలయ బాధ్యతలను చేపట్టారు. ఈకాలంలో ఆయన చేసిన సేవలు చెప్పుకోవడానికి ఏమీ లేదనే చెప్పాలి. ప్రతీ ఏడాది అమ్మవారికి నిర్వహించే జాతర ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఈజాతర ఏర్పాట్లుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖపైనే ఉంది. కానీ సదరు అధికారి మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సాదారణమైపోయింది. దీంతో ఉత్సవ కమిటీపై ఎక్కువ బాధ్యతలు పడుతున్నాయి. ఈఏడాది జాతర ఈనెల 16నుంచి 18 వరకు జరుగు తుంది. ఇప్పటివరకు క్యూలైన్ల ఏర్పాటుపైనే దృష్టి సారించలేదంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు.

కమిటీ ప్రమాణ స్వీకారం మీడియాకు చెప్పని ఇవో..

శ్రీఎల్లారమ్మ అమ్మవారి కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం ఆలయ ఆవరణలో కమిటీ ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేసారు. ఈప్రమాణ స్వీకారానికి మీడియాకు సమాచారం ఇవ్వాల్సిన కనీస బాధ్యత దేవాదాయశాఖపై ఉంది. కానీ తనకేమీ పట్టనట్లుగా కార్యక్రమాన్ని తనకను సన్నల్లో తూతూతమంత్రంగా నిర్వహించేశారు. ఈవిషయం తెలుసుకున్న మీడియా జర్నలిస్టులు ఫోన్లో సంప్రదించినా ఫోన్ ఎత్తరు. అందుబాటులో ఉన్నప్పుడు అడిగితే అంతా కమిటీయే చూసుకుంటుందని చెప్పి సమాధానం దాటవేస్తున్నారు. ఇంతలా నిర్లక్ష్యంగా ఉన్న అధికారితో వచ్చే జాతరలో ఎటువంటి ఇబ్బందులు ఎదురవుతాయోనని భక్తులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

అఖిలభారత తెలుగు సాహితీ సదస్సుకి గౌరినాయుడికి ఆహ్వానం

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండలంలోని కితన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీవేత్త డాక్టర్ కిలారి గౌరు నాయుడుకి అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు ఆహ్వానం లభించిందని గౌరీ నాయుడు తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 30 వ వార్షికోత్సవ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం నిర్వహణలో ఈ నెల 9 10 తేదీలలో కాకినాడ పట్టణంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నారని విద్యా రంగంలో మాతృభాష అవశ్యకత అనే అంశంపై గౌరనాయుడు ప్రసంగిస్తారని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సాహితీ ప్రముఖులు కళాకారులు స్నేహితులు తదితరులు గౌడ్ నాయుడుకి అభినందనలు తెలిపారని తెలిపారు సాహిత్య సంగీత సాంస్కృతిక కళా రంగాలలో గవర్నమెంట్ చేస్తున్న కృషికి గుర్తింపు లభించడం పట్ల రాచకొండ నరసింహ శర్మ సాహితీ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు.

ఆరోగ్య సురక్ష ద్వారా కంటి అద్దాలు పంపిణీ



విశాలాంధ్ర-బెలగాం : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వున్న సచివాలయంలో గతంలో నిర్వహించిన నేత్ర పరీక్షలలో భాగంగా దృష్టి దోషం వున్న వారికి కళ్లజోళ్లు కోసం సిఫార్సు చేసిన వారందరికీ కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్నట్లు అలాగే జిల్లా వ్యాప్తంగా నేత్ర వైద్య సిబ్బంది ద్వారా ఉచిత కళ్ళజోళ్లు పంపిణీని జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్ర సిబ్బంది పర్యవేక్షణలో అంద చేయాలని జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి డా. నగేష్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో నేత్ర పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు అవసరం అయిన మొత్తం 1,922 మందికి ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేయనున్నట్లు అలాగే కంటి వ్యాధులు మరియు నేత్రదానంపై అవగాహన, వ్యాధులు రాకుండా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించాలని నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు, జిల్లా అంధత్వ నివారణ అధికారి డా. సుకుమార్ బాబు, నేత్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమష్టి కృషితో మాతృ శిశు మరణాలు నివారణ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జగన్నాథరావు



విశాలాంధ్ర-బెలగాం: సమష్టి కృషితో మాతృ శిశు మరణాలు నివారణ చేయవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బగాది జగన్నాథరావు అన్నారు. వెలుగు కార్యాలయంలో ప్రిజమ్10 పై నిర్వహించిన మండల మహిళా సమాఖ్య సమన్వయ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పాల్గొని పలు సూచనలు చేశారు. శిశు మరణాల రేటు, రక్తహీనత నివారణ లక్ష్యంగా ప్రిజమ్10 ప్రాజెక్ట్ ద్వారా జిల్లా వ్యాప్తంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, కలెక్టర్ ప్రత్యేక చొరవతో ప్రవేశపెట్టిన ప్రిజమ్10 ప్రాజెక్ట్ కార్యచరణ పలు శాఖల సమన్వయంతో, సమష్టి కృషితో నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సచివాలయాల పరిధిలో రక్తహీనత ఉన్న గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికల వివరాలు, పౌష్టికాహార లోపం గల పిల్లల వివరాలు ఇవ్వడం జరిగిందని వీరిని నిత్యం పర్యవేక్షణ చేయడానికి వైద్య, సచివాలయ, స్వయం సహాయక సంఘాలు, శిశు సంక్షేమ శాఖ, వెలుగు, మహిళా సమాఖ్య శాఖల నుండి నియమించిన అడాప్షన్ అధికారులు ఉంటారన్నారు. వీరు వారికి నిర్దేశించిన గర్భిణీ, బాలింతలు, శిశు ఆరోగ్యం ఏ మేరకు వృద్ధి చెందుతుంది, ప్రజల్లో వీటి ప్రాముఖ్యతను వివరిస్తూ, అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వెలుగు ఎపిడి వై. సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి

విశాలాంధ్ర-బొబ్బిలి : మహాశివరాత్రి పర్వదినం మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కోమిరి కృష్ణమూర్తి హెడ్ కానిస్టేబుల్-1273 విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, గోపాల రాయుడుపేట గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న గుగ్గిలాపు అప్పల నరసయ్య మరియు అందత్వంతో బాధపడుతున్న ఎడారి సింహాచలమమ్మ గార్లకును 50 కేజీ బియ్యం, బట్టలు మరియు పేద మహిళలకు చీరలు, స్టీల్ గ్లాసులు వంగపండు లక్ష్మనాయుడు , నాగిరెడ్డి సత్యం, వంగపండు తిరుపతిరావు , గండి బలరాం, బంటు శంకర్రావు , బొండపల్లి లక్ష్మణరావు లసమక్షంలో అందజేశారు. పేదలకు నిత్యవసర సరుకులు అందజేసిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తిని గ్రామ ప్రజలు సేవలను కొనియాడారు.

ఓ మహిళా మేలుకో....

-ప్రముఖ సామాజికవేత్త, రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ డైరక్టర్ డా. ఊహ మహంతి పిలుపు

విశాలాంధ్ర-బెలగాం: మహిళామణులు అందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను ప్రముఖ సామాజికవేత్త, రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ డైరక్టర్ డా. ఊహ మహంతి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లనమ్మ అంటూ దిగులు చెందకు ఆడ పులిలా ఈ లోకానికి నీవేంటో నిరూపించి, తోటి మహిళల్లో వెలుగుని నింపు నివేంటో ఈ ప్రపంచానికి తెలియజెప్పు అని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి ఏడాది మార్చి 8న నిర్వహించుకుంటామని, అంతర్జాతీయ మహిళాదినోత్సవం ఒక కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందని, ఎంతోమంది మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలు చేశారని, ఆ పోరాటాల ఫలితమే ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ అని తెలిపారు. ప్రపంచంలో మహిళల పట్ల ఉన్న వివక్షను బద్దలు కొట్టడమే ఈ ప్రత్యేక దినోత్సవం ప్రధాన లక్ష్యమని, దేశ జనాభాలో దాదాపు సగం ఉన్న మహిళలు ఆర్థికంగా, సామాజికంగా సమాన హక్కులు, సాధికారత సాధించకుండా అభివృద్ధి అసాధ్యమన్న వాస్తవాన్ని ప్రపంచమంతా ఆమోదిస్తున్నదని, కుటుంబం, దేశం ప్రగతిపథంలో పురోగమించటంలో మహిళలే కీలకమన్న విషయాన్ని గుర్తెరిగిన ప్రభుత్వాలు వారి అభివృద్ధి, సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. అనేకరంగాల్లో ఇప్పటికీ వివక్ష కొనసాగుతున్నప్పటికీ మహిళల రక్షణ, స్వావలంబనకోసం అనేక చట్టాలు చేసాయని, మరి ముఖ్యంగా మహిళలకు అన్ని రంగాల్లో సమానత్వం కోసం మహిళా బిల్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు చేస్తున్నాయని, కేవలం అవగాహనా రాహిత్యం వల్లే ఇప్పటి వరకూ మహిళలపై జరిగిన ఘాతుకాలు చాలని, ఇకపై ఇలాంటివి జరగకుండా చూస్కోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని అన్నారు. ఇక మహిళలు మేల్కోవాలిసిన సమయం వచ్చిందని మీకోసం ఎన్నో అవకాశాలు ఏదురుచూస్తున్నాయని దయచేసి స్వీయఅఘాయిత్యాలకు పాల్పడటం మానుకోండని అన్నారు. మీకు ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే తక్షణ సాయం అందించేందుకు పోలీస్ స్టేషన్లలో ఉమెన్ డెస్కులు ఉన్నాయని, మీరు చేయవలసిందల్లా ఫిర్యాదు చేయడమేనని ఫిర్యాదు చేయడం వల్ల మీ పేరు బయటకు వచ్చే ప్రమాదం ఉందని భావించకండని, పూర్తి గోప్యతతో మీ సమస్యను నివారించేలా పరిస్థితులు మారిపోయాయని గుర్తించండని, మీరు ప్రత్యక్షంగా పోలీస్ స్టేషన్ వరకూ వెళ్లలేమనుకుంటే సామాజిక మాధ్యమాల ద్వారా అయినా మీ ఇబ్బందులను తెలుపవచ్చని, లేకపోతే 100 కాల్ చేసి కూడా మీ సమస్యలను వివరించవచ్చని అన్నారు. 376 ఐపిసి- మహిళను ఆమె అనుమతి లేకుండా మాన భంగం చేయడం, శీతల పానీయాల్లో మత్తు మందు కలిపి ఈ చర్యలకు పాల్పడటం ద్వారా కనిష్టంగా 7 సంవత్సరాలు, గరిష్టంగా యావజ్జీవ కారాగార శిక్షతో పాటూ పాల్పడిన విధానం బట్టి జరిమానా కూడా విధిస్తారని చెప్పారు. ఇప్పటి నుంచైనా స్త్రీలు ఇలాంటి చట్టాల పై అవగాహన కల్పించుకుంటారని ఆశిద్దామని ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లితండ్రులుగా మీరు చెయ్యవలసింది ఒకటే మగపిల్లలకు చిన్నతనం నుంచే ఆడవాళ్లను గౌరవించడం నేర్పించండని ఆడ, మగ అంటూ బేధం చూపకుండా చదువు, పని ఏదైనా ఇద్దరికి సమానత్వం పాటించాలని, శరీరం, మనస్సు రెండూ దృఢంగా మారడానికి వారికి మేమున్నాం అంటూ ధైర్యమివ్వాలని కోరారు. మహిళలను గౌరవించడం భారతీయ సంప్రదాయం మరియు మన గొప్ప సంస్కృతిలో ఒక భాగం అని, మన భరతమాతను ఎలా గౌరవిస్తామో అలాగే ప్రతి మహిళను గౌరవిద్దామని, మరొకసారి అందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలకై 'కలలకు రెక్కలు' సరికొత్త పథకం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: మహిళల కోసం కలలకు రెక్కలు సరికొత్త పథకాన్ని తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముందడుగు వేశారని నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం - జనసేన పార్టీల విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని తెలుగుదేశం పార్టీ కార్యాలయం అశోక్ గారి బంగ్లాలో శుక్రవారం మహిళా దినోత్సవ సమావేశంలో మాట్లాడారు. మహిళల కోసం రూపొందించిన "కలలకు రెక్కలు" అనే సరికొత్త పథకం గురించి వివరించారు. మన రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకుకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని వచ్చారన్నారు. రాష్ట్రంలో మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంకు లోన్ కు తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత (హామీ) వహిస్తుందని వివరించారు.ఈ పథకం కింద కోర్సుల కోసం మహిళలు తీసుకునే మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఏ తెలుగింటి ఆడబిడ్డ కూడా నిధుల కొరత కారణంగా తమ కలలతో రాజీ పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ పథకం కింద అర్హత ఉన్న మహిళలందరూ దేశంలో ఎక్కడైనా తమకు నచ్చిన ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసించవచ్చు అని అదితి విజయలక్ష్మి గజపతి రాజు తెలిపారు. అనంతరం వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన మహిళలను శాలువాతో సత్కరించి జ్ఞాపికతో గౌరవించడం జరిగింది. **సన్మాన గ్రహీతలు :** ప్రసాదుల కనకమహాలక్ష్మి - రాజకీయ రంగం, మత్స సంతోషి - క్రీడాకారిణి, కేతా వస్తిరాణి - కండక్టర్, దివ్య దీప్తి - వైద్యురాలు, ఆచంట మణి - ఉపాధ్యాయురాలు, డా. సుధామాధురి - వైద్యురాలు, మాన్యాల ఉమారాణి - వొకేషనల్ ఎడ్యుకేషన్ టీచర్, మజ్జి పైడమ్మ - రాజకీయ రంగం, మెహెర్ లతా - కర్ణాటక సంగీతం, కొర్నాన రాజ్యలక్ష్మి - రాజకీయ రంగం ఈ సమావేశంలో తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ సందర్భంగా ఆర్టీసీ కండక్టర్లకు బహుమతులు పంపిణీ

శృంగవరపుకోట : మహిళా దినోత్సవ సందర్భంగా ఎస్.కోట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మహిళా కండక్టర్లకు విజయనగరం జిల్లా ప్రజా రవాణాధికారి సి హెచ్ అప్పలనారాయణ చేతుల మీదుగా బహుమతులను శుక్రవారం అందజేశారు. డిపో మేనేజర్ కె.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రీజినల్ సేఫ్టీ ఇన్స్పక్టర్ వేణు, పలువురు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రమేష్, జిల్లా ప్రజా రవాణాధికారి అప్పలనారాయణ మహాశివరాత్రి సందర్భంగా పుణ్యగిరి మరియు సన్యాసయ్యపాలెంనకు వెళ్లి ప్రత్యేక బస్సులకు వెళ్ళు సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి యాత్రికులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



విజయనగరం అర్బన్: శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న క్లబ్ నడక మైదానంలో క్లబ్ అధ్యక్షుడు తాడ్డి ఆదినారాయణ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ పెద్దలు,వాకర్స్ ఇంటర్నేషనల్ గోల్డ్ డోనర్, 42వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పిన్నింటి కలావతి ను ఘనంగా దుస్సాలువాలుతో సత్కరించారు. అనంతరం క్లబ్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాష్టారు,గౌరవ సలహాదారులు ఆరికతోట తిరుపతిరావు మాట్లాడుతూ ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, మహిళలు ప్రతీ ఇంట్లో వెలుగులు నింపడమే కాకుండా అన్ని రంగాల్లో రాణించి ప్రపంచానికి వెలుగునిస్తున్నారని మహిళల యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. అనంతరం క్లబ్ సీనియర్ సభ్యులు కర్రోతు ఈశ్వర ప్రసాదరావు (బుజ్జి)పుట్టినరోజు సందర్భంగా క్లబ్ ఆనవాయితీ ప్రకారం క్లబ్ సభ్యులంతా ఆయన సేవలను కొనియాడుతూ అభినందించి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ ఎడ్ల గణేష్, డిస్ట్రిక్ట్- 102మాజీ డిప్యూటీ గవర్నర్ పతివాడ నారాయణరావు మాస్టారు,క్లబ్ ఉపాధ్యక్షుడు వల్లూరి శ్రీనివాసరావు, కోశాధికారి ఆర్.సి.హెచ్. అప్పలనాయుడు,ఉప కార్యదర్శి వై.నలమరాజు , మరియు భారీ సంఖ్యలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎంఈఓ సూరిదేముడుకు సత్కారం

సీతానగరం: అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకొని మండల విద్యాశాఖధికారిని జి సూరి దేముడును ఉత్తమ మహిళ అధికారిగా పార్వతీపురం లయన్స్ క్లబ్ ఎంపిక చేసి శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఆమెగత 8ఏళ్లుగా విద్యాపరమైన సేవలు అందించేందుకు చేసిన కృషికి,విశిష్ట సేవలను గుర్తించి ఆమెకుఈసత్కారం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొగ్గ మోహన్, డాక్టరు యాళ్ల వివేక్, డా. ప్రతిభాదేవి, డా. పద్మజ, డా. వాగ్దేవి, మంచుపల్లి శ్రీరాములు, యందవనిర్మలా కుమారి,సీనియర్ అడ్వకేట్ జోగారావు,దామోదర్, ఓం శాంతి సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు. తనకు లయన్స్ క్లబ్ చేసిన సత్కారం మరువలేనిదని మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు తెలిపారు. ఆమెను కలిసిన ఉపాధ్యాయ సిబ్బంది అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

యుటిఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో...

చీపురుపల్లి : అంతర్జాతీయ మహిళదినోత్సవం సందర్భంగా రామలింగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం గొర్లె పద్మావతి అధ్యక్షతన యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(యుటిఎఫ్) మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.. కార్యక్రమంలో ఉత్తమ తల్లులని ప్రతీ తరగతి నుంచి ఎంపిక చేసి ప్రోత్సాహకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రథమ పౌరురాలు ఇప్పిలి నారాయణమ్మని సత్కరించారు. కార్యక్రమంలో తల్లులకి ఇచ్చిన చిరుకానుక లు రిఫ్రెషమెంట్స్ "వైభవ్ జ్యువలరీ "రాజాం బ్రాంచ్ వారు అందించారు. వాళ్ళకి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కృతజ్ఞతలు తెలియచేసారు. శోధన స్వంచంద సేవాసంస్థ వారు బహుమతులు ఇచ్చారు. కార్యక్రమానికి మండలాధ్యక్షురాలు ఇప్పిలి వెంకటనరసమ్మ ముఖ్యఅతిధిగా విచ్చేసారు.

ఆదివాసీల హక్కుల రక్షణకై 10న ఏజెన్సీ బంద్‌కు సిపిఎం పిలుపు

విశాలాంధ్ర -బెలగాం: పార్వతీపురం కలెక్టరేట్ వద్ద ఒకరోజు ఆదివాసి జన రక్షణ దీక్షను శుక్రవారం సిపిఎం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం. కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన దీక్షనుద్దేశించి మాట్లాడుతూ గిరిజనులకు నష్టం చేసే విధానాలని కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని అందులో భాగంగానే ఎన్నో ఏళ్లు పోరాడి సాధించికున్న హక్కులను కాలరాస్తు గిరిజనులకు ద్రోహం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి డిఎస్సి గిరిజన నిరుద్యోగులకు ఉపయోగం లేదని అందుకనే గిరిజన నిరుద్యోగుల స్పెషల్ డిఎస్సీ విడుదల చేయాలని, రద్దు చేసినటువంటి జీవో నెంబర్ 3.పై ఆర్డినెన్స్ ఇవ్వాలని, అటవీ భూముల చట్ట సవరణ రద్దుచేసి 1/ 70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, మార్చి 10వ తేదీన జరుగనున్న గిరిజన ఏజెన్సీ బందుకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ఈ దీక్షలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం వన సంరక్షణ పేరుతో 1/70 చట్టానికి తూట్లు పొడుస్తుందని 5వ షెడ్యూల్డులో ఉన్న గిరిజన సంపద గనులు, ఖనిజాలను, విలువైన భూములను కొల్లగొట్టి కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు నైవేద్యం పెడుతుందని గతంలో టిడిపి, ఇప్పుడు వైసిపి, బిజెపి అడుగులకు మడుగులోత్తుతూ గిరిజనుల హక్కులను గిరిజన సంపదను దోపిడి దారులకు కట్టబెడుతున్నారన్నారు. కావున గిరిజనుల సమస్యలు పరిష్కారం చేయాలని జరుగుతున్న ఏజెన్సీ బంద్ కు, నిరసన ప్రదర్శనలు ర్యాలీలు మద్దతుగా పాల్గొని జయప్రదం చేయాలని ఆదివాసి జన రక్షణ దీక్షలో కూర్చున్న నాయకులకు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ దీక్షలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, నాయకులు ఎం. తిరుపతిరావు, బంటు దాసు, గొర్లి వెంకటరమణ, సూరిబాబు, పి. రాము, ఎ. బలరాము, గవర వెంకటరమణ, పడాల రాజశేఖర్, యమ్మల మన్మధరావు, సింహాచలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు)కి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకులు విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలి రెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ సభ్యులు మీసాల వరహాలనాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిధి మరియు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పతివాడ రాజారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మంగళగిరి శ్రీనివాసరావు మరియు మండల నాయకులతో ఎంపీ తనయుడు బెల్లాన వంశీకృష్ణ తో కలిసి ఎంపీ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ ని కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులుతో రెండోసారి ఎంపీ అవ్వాలని కోరుకున్నానన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈ ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాలనాయుడు ఆధ్వర్యంలో పంచాయతీ ఆఫీస్ అవర్ణలో బర్తడే కేక్ కట్ చేశారు అనంతరం శ్రీ ఉమరామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు రొట్టి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారుల శీనుబాబు, రఘుమండ త్రినాధ, మీసాల వెంకట రమణ, చందకు గురు నాయుడు, పనస అప్పారావు, శ్రీ కనకమహలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఇప్పిలి సూర్య ప్రకాష్ (గోవిందా), స్థానిక ఎంపిటిసిలు వార్డు మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు, ముఖ్య నాయకులు, చీపురుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ప్రభాత్ కుమార్, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వరునికి పోటెత్తిన భక్తులు



విశాలాంధ్ర -వంగర: మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం సంగాంసంగ మేశ్వరునికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం వేకువున మూడు గంటల నుండి సాయంత్రం వరకూ భక్తులు తాకిడి అంతకంతకూ పెరుగుతూ వచ్చింది.ఎక్కడ చూసిననూ భక్తులతో ఆలయం లోపల బయట కిక్కిరిసి పోయింది.భక్తులు జాతరకు వచ్చిన వారు ముందుగా సంగమేశ్వరుని సమీపాన గల నాగావళి, సువర్ణముఖీ,వేఘావతి నదుల కలవ నున్న త్రివేణి సంగమం వద్దను స్నానాలాచరించి,పరమాత్ముని దర్శించుకుంటున్నారు. భక్తులు పెద్దసంఖ్య లో తరలిరావడంతో స్వామి దర్శనానికి భక్తులు క్యూలో రెండు,మూడు గంటలునిలుచుంటే తప్ప, ఆ పరమాత్మునిదర్శించుకొలేక పోతున్నారు. భక్తులు ఉమ్మడి జిల్లాల్లో గల విజయనగరం, మన్యం పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల నుంచి రావటం కనిపించింది. శివరాత్రి మొదటి పర్వదినాన భక్తులు జాగరణ చేస్తారు. జాగరణము అనగా ప్రకృతిలో నిద్రాణమైయున్న శివశక్తిని, శివపూజా భజన లీలా శ్రవణాదులతో మేల్కొలిపి, తాను శివుడై, సర్వమును శివ స్వరూపముగా భావించి, దర్శించుటయే నిజమైన జాగరణం గా చెప్పక తప్పదు. అప్పుడు శివపూజలో సాయుజ్యము, శివభజనలో సామీప్యము, శివభక్తులతో కూడి, శివ విషయములు ప్రసంగించుటలో సలోక్యము, శివధ్యానములో సారూప్యము సిద్ధించునని ఆదిశంకరాచార్యులు మాట ప్రత్యక్ష సత్యమగునుగా భక్తులుబావిస్తారు.ఈ నాలుగింటిని శివరాత్రి నాడు ప్రత్యక్షముగా సాధించుటయే శివరాత్రి జాగరణంగాను, జాగరణ దినమున ఉపవాసము ఉంటారు. ఈ జాగరణ చేస్తుండటం వల్ల సమయంలో సంగమేశ్వర ఆలయం వద్దను భక్తుల కోసం ఆలయ కమిటీ పలు సాంస్కృత కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

శివరాత్రి సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర-రామభద్రపురం: మహా శివరాత్రి సందర్భంగా శివాలయాలలో శుక్రవారం మహిళలు శివుడికి పసుపు కుంకుమ%శ్రీ%, టెంకాయ అగరవత్తులతో ప్రత్యేక పూజలు చేశారు. రామభద్రపురం గిరిజ రామలింగేశ్వర ఆలయంలో, తారాపురం శ్రీ ఉమా ఉగ్గేశ్వర ఆలయంలో, కొట్టక్కి, భీమలింగేశ్వర ఆలయంలో ఆలయంలో అలాగేనరసాపురం శివాలయాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివుడిని దర్శించుకున్నారు. అలాగే ఆలయాలు శివనామస్మరణంతో మారుమ్రోగాయి.

మొండెంఖల్ లో పోలీసు మార్చ్ ఫాస్ట్

విశాలాంధ్ర-కురుపాం: 2024 సాదారణ ఎన్నికలు నేపథ్యంలో మండలంలోని మొండెంఖల్‌లోఎల్విన్పేట సిఐ సత్య నారాయణ, నీలకంఠాపురం ఎస్ఐ నీలకంఠ రావులో ఆధ్వర్యంలో కేంద్ర రక్షణ బలగాలు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి అభద్రతాభావం వద్దని కేంద్ర, రాష్ట్ర, రక్షణ బలగాలు మీకు అండగా నిలుస్తుందని తెలిపేందుకు కవాతు నిర్వహించి నట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే చంద్ర బాబు ముఖ్యమంత్రి కావాలని చీపురుపల్లి నియోజకవర్గ మహిళ నాయకులు అరతి సాహు, సబ్బి సోనియా, అద్దురి భారతి అన్నారు. చీపురుపల్లి టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాహు మాట్లాడుతూ మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు ఆర్థిక ఇబ్బందులుతో చదువు మధ్యలో ఆపకుండా ఉన్నత చదువులు చదువుకోవాలి అనుకునే మహిళలుకు నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలలకు రెక్కలు అనే పథకం ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమం ఉపయోగించే మహిళలు 9261292612ఫోన్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలిని కోరారు.

అడ్డాపుశీల శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర-బెలగాం : ఆయుష్ శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు మహా శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎటువంటి ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తకుండా పార్వతీపురం మండలం అడ్డాపుశీల శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం వద్ద బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించారు. ఎండ తాపం నుండి ఉపశమనం కొరకు ధాన్య పంచక కషాయ, ఉశీరాసవ, షడంగ చూర్ణం మందులు, వాత నొప్పులకు నారాయణ తైలం, కర్పూర, బలా తైలాలు, జీర్ణ కోశ సమస్యలకు హింగువాష్టక చూర్ణం, త్రిఫల చూర్ణం మొదలగు మందులు మరియు ఇతర సాధారణ సమస్యలకు అవసరమైన ఆయుర్వేద మందులు శిబిరంలో ఏర్పాటు చేశారు. ఆరోగ్య సమస్యలు తెలిపిన కొంత మంది భక్తులకు డాక్టర్ హేమాక్షి పరీక్షించి వారికి అవసరమైన మందులు అందజేశారు. ఆరోగ్య పరంగా పలు సూచనలు చేశారు. దీర్ఘకాలికంగా ఉన్న ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేదం మందులతో మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది పద్మ, పైడితల్లి, శ్రీనివాస్ ఉన్నారు.

ఆఫీస్ సూపరింటెండెంట్ గా కే.గోపాల్ దాస్ పదోన్నత

విశాలాంధ్ర-రాజాం: స్థానిక ఏరియా హాస్పిటల్‌లో సీనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న కే గోపాల్ దాస్ కూ గురువారం డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ జోన్ వన్ నిర్వహించిన పదోన్నత లో ఆఫీస్ సూపరింటెండెంట్ గా తిరిగి ఇదే రాజాం ప్రాంతీయ హాస్పిటల్ నందు పదవి బాధ్యతలు చేపట్టిన గోపాల్‌దాస్ కు హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్, కరణం హరిబాబు, డాక్టర్లు కళ్యాణ్ బాబు, మహేష్ బాబు, అప్పలనాయుడు, కోటేశ్వరరావు, రాజశేఖర్, ప్రధాన్, ఏవో. కర్రి చంద్రశేఖర్, సిబ్బంది అభినందించారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు పారమ్మ కొండ

పారమ్మతల్లిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం రాజన్న దొర

విశాలాంధ్ర-పాచిపెంట : మహాశివరాత్రి పర్వదినం కావడంతో మండలంలో గల శివాలయాలు వేకువజాము నుండే భక్తులతో కిటకిటలాడయి ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన పారమ్మ తల్లి దేవాలయం జిల్లా నలుమూల నుడే కాకుండా ఒడిస్సా ఛత్తీస్గడ్ రాష్ట్రాల్లో ఉండే కాకుండా పోలీస్ జిల్లాల నుండి భక్తులు తారలు వచ్చి ప్రారం భోత్సవం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారుశివరాత్రి పర్వదినమున మండలంలో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. పారమ్మ కొండకు ఉదయం నుండే భక్తులు బారులు తీరారు. పారమ్మ తల్లిని దర్శించుకునేందుకు ఉత్తరాంధ్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో పాటు ఒడిస్సా రాష్ట్రం నుండి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా దేవాదాయ ధర్మదాయ శాఖలతో పాటు సనాతన ధర్మ పరిషత్ పలు స్వచ్ఛంద సేవా సంస్థలు తమ వంతు సేవలను అందించారు. పారమకొండ మధ్య భాగంలో గల పాండవులు గృహ వద్ద భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు మహాశివరాత్రి పర్వదినాన అంత లెక్క శివాలయాల లో పూజలు జరిగితే ఇక్కడ మాత్రం ప్రత్యేకంగా ప్రారంభ తలని దర్శించుకోవడం ప్రత్యేకంగా నిలిచింది కొండ దిగువు నుండి కొండపైకి వెళ్లే భక్తులకు త్రాగునీరు నీడ సదుపాయం వంటి సౌకర్యాలు కల్పించారు. సాలూరు ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను నడిపారు. ఇక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పారమ్మ తల్లిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం :

పారమ్మ తల్లిని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర దంపతులు దర్శించుకున్నారు. కొండపైన అఖండజ్యోతి వెలిగించారు. తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆమెతో పలువురు నాయకులు పారమ్మ తల్లిని దర్శించుకుని భక్తులకు ఉచిత ప్రసాదాలను అందజేశారు ఈ మేరకు కొండ దిగువన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మంచాడవలసలో గోకర్ణేశ్వరాలయం స్థానిక మల్లికార్జున స్వామి ఆలయం కర్రివలస కరి చర్మంబేశ్వర ఆలయం గురువు నాయుడుపేట నందీశ్వర ఆలయం తాడూరు పెద్దవలస శివాలయాలు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి జాగారాలు చేసే భక్తులకు ఆలయ కమిటీలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసి అన్న సమారాధన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

శివరాత్రి పర్వదినం రోజు హోమం...



విశాలాంధ్ర-రాజాం: విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం రేగిడి మండల , కొర్లవలస గ్రామ సమీపం లో 200 సంవత్సరాల క్రితం వెలసిన స్వయంభూ ఎండల మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్త, దేవాలయ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ శివ స్వామీజీ ఆధ్వర్యం శివరాత్రి పర్వదినం రోజు ఉదయం ఏడు గంటలకు దేవాలయ ప్రాంగణం లో లోక కల్యాణం కోసం ఆవు పిడకలు, నెయ్యి తో పంచహెూమ కుండీగా ఏర్పాటు చేసిన మహా అగ్నిజ్వాలలో మధ్యలో కూర్చొని 1008 సార్లు మహా మృత్యుంజయ మంత్ర జపాన్ని చేశారు ఈ అగ్నిజ్వాల మధ్యలో కూర్చొని మృత్యుంజయ హెూమం సుమారు రెండు గంటల పాటు చేయడం జరిగింది ఇలాంటి కార్యక్రమం దక్షిణ భారతదేశంలో చేస్తారని అటువంటి కార్యక్రమం మన ప్రాంతంలో జరపడం ఆ పరమేశ్వరుని కృప అని అన్నారు. గాలిలో ఉండే విషవాయువులు తగ్గించే గుణం స్వదేశీ ఆవు,అవునెయ్యిలో ఉంటుందని, ఇది లోకకల్యాణం కోసం చేయటానికి తలపెట్టడం జరిగిందని శివస్వామీజీ తెలిపారు.

బీసీలకు రక్షణగా నిలుస్తాం

విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున, నియోజకవర్గ ఇన్చార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : తెలుగు రాష్ట్రాల్లో బీసీలకు న్యాయం చేసిన పార్టీ టీడీపీ అని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున, పూసపాటి అదితి గజపతి రాజు తెలిపారు. విజయనగరం అశోక్ బంగ్లాలో గురువారం బీసీ డిక్లరేషన్ చేయటం వల్ల చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించక ముందు బీసీల పరిస్థితి దుర్భరంగా ఉండేదన్నారు. టీడీపీ ఆవిర్భావం తర్వాత గణనీయంగా మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. ఎంతోమంది బీసీలను రాజకీయాల్లోకి తీసుకొచ్చి పదవులు ఇచ్చారన్నారు. కళావెంకటరావు, పతివాడ నారాయణస్వామి నాయుడు, ఎర్రన్నాయుడు, యనమల రామకృష్ణుడు వంటివారు ఉన్నారని తెలిపారు. బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమైందన్నారు. జగన్ ముఖ్యమంత్రి అవ్వాలని 2019 ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కార్పొరేషన్లు పెట్టి బీసీలకు ఏమైనా నిధులు ఇచ్చారా? అని ప్రశ్నించారు. వెనుకబడిన వర్గాలకు ఇవ్వాల్సిన సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారని తెలిపారు. బీసీలపై దాడులు జరుగుతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జగన్‌కు ఈ సామాజిక వర్గాలంతా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. టీడీపీ, జనసేనల బీసీ డిక్లరేషన్‌తో బీసీలకు అన్ని విధాలా రక్షణ లభిస్తుందన్నారు. 50 సంవత్సరాలకే పింఛన్, బీసీలకు రక్షణ చట్టం, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిపోకుండా బీసీలకు మాత్రమే అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బీసీలకు ఆర్థికంగా, రాజకీయంగా, ఉపాధిపరంగా అండగా నిలవడమే తమ అభిమతమన్నారు. కులగణన చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఐవీపీ రాజు, పిళ్ళా విజయ్ కుమార్, అవనాపు విజయ్,ప్రసాదుల ప్రసాద్,కనకల మురళి మోహనరావు, కంది మురళి నాయుడు, కొండ్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పిఎం సురక్షిత మాతృత్వ కార్యక్రమంలో 36 మందికి తనిఖీలు

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రం వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ ధరణి 36మంది గర్భిణీలకు ఉచిత తనిఖీలు, మందుల పంపిణీ, ఆరోగ్య విద్యా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని బానాది గ్రామానికీ చెందిన శ్రీ సత్యసాయి బాబా ట్రస్టు ఆధ్వర్యంలో 36మంది గర్భిణీలకు ఉచిత భోజన సదుపాయం కల్పించారు.